నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

సోమవారం MONDAY 27.1.2025

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 232 || వెల (Price) రూ.6.50

....త్రయోదశి....

సోమవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-09. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 8-35 వరకు. నక్షత్రం: మూల ఉదయం 9-02 వరకు, తదుపరి పూర్వాషాఢ. వర్జ్యం: ఉదయం 7-23 నుంచి ఉదయం 9-02 వరకు, పునర్ వర్జ్యం: సాయంత్రం 6-36 నుంచి రాత్రి 8-12 వరకు. రాహుకాలం: ఉదయం 8-14 నుంచి ఉదయం 9-39 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-51 నుంచి పగలు 1-36 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-07 నుంచి పగలు 3-52 వరకు. అమృతకాలం: తెల్లవారు జామున 4-11 నుంచి తెల్లవారుజామున 5-46 వరకు.

హైదరాబాద్‌లో..

త్రివర్ణ సంబురం

భారత 76వ గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పల్లె నుంచి ఢిల్లీ దాక ప్రజలు సంబురాల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయగా.. కర్తవ్యపథ్‌లో నిర్వహించిన వేడుకలు సైనికశక్తిని చాటాయి. హైదరాబాద్ పరేడ్‌మైదానంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పతాకావిష్కరణ చేశారు. 6

ఢిల్లీలో...

• తిరుపతిరెడ్డే అంతా!

ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలోని చంద్రవంచలో జరిగిన సభలో వేదికపైన కలెక్టర్, ఐఏఎస్‌లు వెనుక వరుసలో కూర్చోగా.. ముందు వరుసలో సీఎస్ పక్కనే కూర్చున్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి

నేను రాష్ట్రంలో నలుమూలలా తిరిగినా.. మీకు అండగా మా సోదరుడు తిరుపతిరెడ్డి ఉంటడు. అంతా ఆయనే చూసుకుంటడు. మాకు ఏ పదవీ లేకున్నా ప్రజలకు సేవ చేసేందుకు, ఆదుకునేందుకు ముందుకు వస్తాం. ఏ పదవిలో లేకపోయినా ఎప్పటికప్పుడు తిరుపతిరెడ్డి మీకోసం నిలబడ్డడు.

- చంద్రవంచ సభలో కొడంగల్ ప్రజల్ని ఉద్దేశించి సీఎం రేవంత్

17 నిమిషాల్లోనే మాట మార్పు

ఈ రాత్రి నుంచే! కాదు, మార్చి 31లోపు!

రైతు భరోసాపై రేవంత్ రెండు మాటలు

చంద్రవంచ సభ సాక్షిగా నాలుక మడత

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : రైతు భరోసాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మాట మార్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుల ఓట్ల కోసం మ్యానిఫెస్టోలో రూ.15 వేల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి, ఇప్పుడు దాన్ని రూ.12 వేలకే పరిమితం చేసి అన్నదాతలను దగా చేసి తాజాగా పథకం అమలు సమయంలో కూడా మరో సారి రైతన్నల ఉద్వేగాలతో ఆడుకుంటున్నారు. తొలుత జనవరి 26న రాత్రి నుంచే ప్రతి రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ వేదిక మీద ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అదే వేదిక మీద కొద్ది సేపటికే నాలుక 5వ పేజీలో

'ఇందిరమ్మ' ప్రారంభం మళ్లీ మళ్లీ!

నిరుడు మార్చిలో ప్రారంభించిన సీఎం

ఏడాదిలో ఒక్క ఇల్లూ కట్టని ప్రభుత్వం

తాజాగా 4 పథకాల్లో భాగంగా 2

స్కీమ్‌ను మళ్లీ ప్రారంభించిన రేవంత్

ఇండోర్ టూర్‌కు రేవంత్ క్యాబినెట్

నేడు మధ్యప్రదేశ్‌లో జరిగే కాంగ్రెస్ కార్యక్రమానికి సీఎం, మంత్రులు 6

గణతంత్రం సాక్షిగా.. రణరంగం

మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండలం తిర్మలాపూర్‌లో జరిగిన సభలో కాంగ్రెస్ ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డిని చుట్టుముట్టి పథకాలపై నిలదీస్తున్న మహిళలు

సర్కార్‌పై పైలట్ గ్రామాల ఫైట్

నాలుగు పథకాల మంజూరు సభల్లో ఉద్రిక్తత

జాబితాల్లో అర్హుల పేర్లు లేవని ప్రజాగ్రహం

ప్రశ్నించినవారినల్లా లాక్కెళ్లిన పోలీసులు

పలుచోట్ల ప్రతిపక్ష నాయకుల ముందస్తు అరెస్ట్

ఎమ్మెల్యే గండ్రపైకి కోడిగుడ్లు విసిరిన కార్యకర్త

తిర్మలాపూర్‌లో మధుసూదన్‌రెడ్డి నిలదీత

బెండాలపాడులో బీఆర్ఎస్ నాయకులపై దాడి

కాంగ్రెస్ దౌర్జన్యం.. ఉద్యోగికి తీవ్ర గాయాలు

అడిగితే పథకాలు రావు.. నోర్మూసుకోవాలి

అంతర్గ్రామస్తులపై అధికారుల జులుం

పలుచోట్ల సంతకం లేకుండానే ప్రొసీడింగ్స్

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 26 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికో గ్రామంలో ఆదివారం నిర్వహించిన నాలుగు పథకాల మంజూరు పత్రాల అందజేత సభల సాక్షిగా ప్రజాగ్రహం మళ్లీ పెల్లుబికింది. రాత్రికి రాత్రే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పేర్లతో లబ్ధిదారుల లిస్ట్‌లు తయారు చేసి, అర్హుల పేర్లు తొలగించారని గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి. మొన్నటి గ్రామ సభల్లో ఎదురైన నిలదీతలు మళ్లీ జరగకుండా అణచివేసేందుకు పోలీసులు భారీగా మోహరించినా అంతటా నిరసనలు వెల్లువెత్తాయి. మండలానికి 'ఒక్క' గ్రామాన్ని 2వ పేజీలో

జనగామ జిల్లా ఎర్రగుంటతండాలో ఎమ్మెల్యే పల్లాపై దాడిచేసిన కాంగ్రెస్ నాయకులను వదిలి బీఆర్ఎస్ కార్యకర్తలపై లాఠీలతో విరుచుకుపడిన పోలీసులు

పల్లాపై కాంగ్రెస్ దాడి

రాళ్లు, కోడిగుడ్లు, టమాటలు విసిరిన నేతలు

బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల దౌర్జన్యం

16 మందికి గాయాలు, ఒకరికి తీవ్ర రక్తస్రావం

నిరసన తెలిపిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి అరెస్ట్

సభ రద్దు చేసుకుని వెళ్లిన మంత్రి పొంగులేటి

పోలీస్ పహారాలో ఎన్నిరోజులు ప్రభుత్వాన్ని నడుపుతరు?; మాజీమంత్రి హరీశ్ ధ్వజం

పోలీసులా.. కాంగ్రెస్ కార్యకర్తలా?: కవిత

ఎమ్మెల్యే పల్లాను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

జనగామ, జనవరి 26 (నమస్తే తెలంగాణ): జనగామ నియోజకవర్గంలోని ఎర్రగుంటతండాలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన సభ రసాభాసగా, రక్తసిక్తంగా మారింది. ప్రభుత్వం ప్రారంభించిన 4 పథకాలను పేదలందరికీ అందించాలని కోరిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడ్డారు. పోలీసు అధికారుల సమక్షంలోనే పథకం ప్రకారం వెంటతెచ్చుకున్న 2వ పేజీలో

కొత్త బీర్లకు గేట్లు బార్లా!

రాష్ట్రంలోకి కొత్తగా 200 రకాల బీర్ల బ్రాండ్లు

వీటిలో వరల్డ్ టాప్-12 రకాల వెరైటీలు కూడా..

యూత్‌కు అందుబాటులోకి నాన్‌ఆల్కహాలిక్ బ్రాండ్లు

ఉగాది నుంచి సర్కారు కొత్త బీరు పాలసీ 6

గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

హయత్‌నగర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఘటన 5

'కులగణన' జాప్యం! నివేదిక గోప్యం?

సర్వే పూర్తయినట్టు నేటికీ అధికారికంగా ప్రకటించని ప్రభుత్వం

వివరాల కంప్యూటరీకరణ, తుది నివేదికపైనా స్పష్టత కరువు

మరోవైపు సర్వే ఆధారంగానే పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

ఆదినుంచీ కులగణన తీరుపై బీసీ సంఘాల అభ్యంతరాలు

ఇండ్లకు ఇండ్లు సర్వే నుంచి మినహాయించారని ఆరోపణలు

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదికను ఎందుకు వెల్లడించలేదంటూ గతంలో పదే పదే ప్రశ్నించిన కాంగ్రెస్.. నేడు తాను చేపట్టిన కులగణన సర్వేపై మౌనం వహిస్తున్నది. ఇటీవల నిర్వహించిన ఇంటింటి సర్వే నివేదికను వెల్లడించకుండా గోప్యత పాటిస్తున్నది. మరోవైపు ఆ నివేదిక ఆధారంగానే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీకి అర్హులను ఎంపిక చేస్తున్నట్టు చెప్తున్నది. ఇప్పుడు ఈ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నవంబర్ 9న ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, కుల)ను 10వ పేజీలో

తడిబట్టలతో రా.. నేనూ వస్తా

పాలమూరును నిర్లక్ష్యం చేసిందెవరో కురుమూర్తి ముందు తేల్చుకుందాం

సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ సవాల్

పాలమూరును మోసం చేసింది కాంగ్రెస్, టీడీపీయే

ప్రాజెక్టులను పెండింగ్ పెట్టింది ఆ రెండు ప్రభుత్వాలే

కేసీఆర్ పాలనలో కృష్ణా జలాలను పారించాం

బీఆర్ఎస్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో రూ.4 వేల కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం

గజ్వేల్ మున్సిపల్ అభినందన సభలో హరీశ్‌రావు

> ఆగస్టు 15న రుణమాఫీ చేస్తామంటూ ముక్కోటి దేవతలపై ఒట్టు పెట్టి అబద్ధాలు ఆడారు. నాలుగు సంక్షేమ పథకాలను అమలుచేస్తామని చెప్పి, అత్యంత పవిత్రమైన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును అవమానపరిచారు. -హరీశ్‌రావు

గజ్వేల్, జనవరి 26: పాలమూరును ఎవరు నిర్లక్ష్యం చేశారో ప్రమాణం చేసేందుకు పవర్‌పుల్ కురుమూర్తి దేవాలయానికి నువ్వు తడి బట్టలతో రా.. నేను కూడా వస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి బీఆర్ఎస్ పట్టించుకోలేదంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గ అభినందన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, టీడీపీ హయంలో పాలమూరును మోసం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కల్వకుర్తి, నెట్టంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులను నీటిపారుదల శాఖ మంత్రిగా తాను రాత్రింబవళ్లు అక్కడే పడుకొని రూ.నాలుగు వేల కోట్లు ఖర్చు చేసి 6.5 లక్షల 5వ పేజీలో

అవిశ్రాంత పోరాటం

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం హైకోర్టుకు ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన 200 మంది

కోర్టు మందలించినా తీరు మారని సర్కారు

ఏడాదిలో 8వేల మంది ఉద్యోగ విరమణ

వారిలో ఒక్కరికీ అందని ప్రయోజనాలు

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ): 'ఇల్లు కట్టుకుందాం.. పిల్లల పెండ్లి చేద్దాం.. అప్పులు తీర్చుకుందాం.. ప్రశాంతంగా ఉందాం..!'- ఇదీ రిటైర్మెంట్ అయ్యే సగటు ఉద్యోగి ఆలోచన. అవసరాలకు అక్కరకొస్తాయనుకున్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందని ద్రాక్షగా మారాయి. దీంతో విరమణ ఉద్యోగులు మానసికంగా, ఆర్థికంగా నలిగిపోతున్నారు. చేసేదిలేక న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఇప్పటివరకు 200 మందికిపైగా రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులు కోర్టు మెట్లెక్కారు. పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించక పోవడంపై ఇప్పటికే హైకోర్టు మొట్టికాయలేసినా రాష్ట్రప్రభుత్వం తీరు మారడం లేదు. సిద్దిపేట జిల్లా మందపల్లి జెడ్పీ పాఠశాలలో పదవీ విరమణ పొందిన గెజిటెడ్ హెచ్ఎం బీ వెంకటేశం ఇటీవల 6వ పేజీలో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Vencobb TASTY CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 66	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	120	206
	Retail Live Bird kg	Skin Less kg
	142	234

Conditions Apply

Issued in the interest of consumers

మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ కన్నుమూత

ఉద్యమంలో సేవలను గుర్తుచేసుకున్న కేసీఆర్

నివాళులర్పించిన హరీశ్, బీఆర్ఎస్ నాయకులు

సంతాపం ప్రకటించిన సీఎం, మంత్రులు 6

దెబ్బతిన్న పోలవరం డయాఫ్రం వాల్

ఎన్‌డీఎస్‌ఏ ప్రామాణికత ఏమిటి?

పూర్తిస్థాయిలో ఏర్పాటు కాని అథారిటీ

89 మంది ఉద్యోగుల్లో ఉన్నది 25 మందే

స్వయంగా కేంద్ర ప్రభుత్వమే పర్యవేక్షిస్తున్న పోలవరం డయాఫ్రం వాల్‌కూ డ్యామేజీ

నేటికీ ఒక్క డ్యామ్‌పైనా నివేదిక ఇవ్వని సంస్థ

మేడిగడ్డపై మాత్రం ఆది నుంచీ హడావుడి

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ): నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) మార్గదర్శకాలను జారీ చేసిన తర్వాతే మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణ పనులను చేపడతామని పదేపదే చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. రిపోర్టును తెప్పించుకునే ప్రయత్నమే చేయలేదు. అసలు ఆ ఎన్‌డీఎస్‌ఏ ప్రామాణికత ఏమిటన్నది ఇప్పుడు ఇంజినీరింగ్ వర్గాల్లో, నీటిరంగ నిపుణుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రాజెక్టుల నిర్మాణంలో, సూచనలు 10వ పేజీలో